ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

# జన నాయగన్

**Dr.Gouse Shaik**
Associate Prof of Hindi,SR & BGNR Govt. Arts and Science College (A)
Khammam,Telangana

Received: 21/05/2026
Article Accepted: 06/06/2026
Published Online: 09/06/2026
DOI:10.53414/Sahithyatharangini.2026.3.1.170

**సారాంశం**

ఈ కథ ఒక అభిమాని హృదయంలోని భావోద్వేగాల ప్రయాణం. తమిళ నటుడు విజయ్ సర్ అంటే నాకు అపారమైన అభిమానం. చిన్నప్పటి నుంచి మా నాన్న తో కలిసి విజయ్ సర్ సినిమాలు చూడటం, ఆయన నటన, డాన్స్ గురించి మాట్లాడుకోవడం నా జీవితంలోని మధురమైన జ్ఞాపకాలుగా నిలిచిపోయాయి.నాన్న మరణించి సంవత్సరాలు గడచినాఇప్పటికీ విజయ్ సినిమాలు చూసినప్పుడు నాన్న తో కలసి ఉన్న అనుభూతి కలగడమే కాకుండా ఆయన జ్ఞాపకాలు తిరిగి సజీవమవుతాయి.విజయ్ సర్ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఆయన ప్రచార కార్యక్రమాలను నేను ఎంతో ఆసక్తిగా గమనించేదాన్ని.అభిమానుల పట్ల ఆయన చూపించే ఆప్యాయత, వినయం, చిన్న చిన్న మానవీయ హావభావాలు నా అభిమానాన్ని మరింత పెంచాయియి. తమిళనాడు ఎన్నికల్లో విజయ్ ఘన విజయం సాధించారని తెలిసి నేను ఆనందంతో ఉప్పొంగిపోయాను. టీవీ వార్తలు, రాజకీయ విశ్లేషణలు చూస్తూ ఆయన సీఎం అవుతారా లేదా అనే ఉత్కంఠలో గడుపాను. కొన్ని రోజులు అనిశ్చితి, ఆశ, నిరాశల మధ్య ఊగిసలాడిన తర్వాత విజయ్ సర్ కు ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం లభిస్తుంది. ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యాన్ని చూసి నేను చాలా భావోద్వేగానికి గురి అయ్యాను. ఆ ఆనంద క్షణంలో మా నాన్న జ్ఞాపకాలు మరింత బలంగా గుర్తుకు వచ్చాయి. విజయ్ రాజకీయ నాయకుడిగా ప్రజల కోసం పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని, ఆయన ప్రయాణం విజయవంతం కావాలని ఒక అభిమానిగా నేను ఆకాంక్షిస్తున్నాను.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

**ప్రధాన అంశాలు:**నాన్న–కూతురు అనుబంధం ,అభిమానంతో ముడిపడిన జ్ఞాపకాలు ,విజయ్ సర్ పట్ల అభిమాన భావం ,రాజకీయ ప్రయాణంపై ఉత్కంఠ ,భావోద్వేగాలు, ఆశలు, గర్వం ,జ్ఞాపకాలు మరియు కుటుంబ బంధాల విలువ

నేను తమిళ నటుడు విజయ్ సర్ కి చాలా పెద్ద అభిమానిని. దాదాపుగా ఆయన నటించిన సినిమాలన్నీ చూసాను. ముఖ్యంగా ఆయన డాన్స్ అంటే నాకు ఎంతో ఇష్టం. స్క్రీన్ మీద ఆయన కనిపిస్తే చాలు, ఆ ఎనర్జీ, ఆ స్టైల్ నన్నెప్పుడూ ఆకట్టుకుంటాయి. విజయ్ సర్ కి ఉన్న అభిమానుల్ని చూస్తే కొన్ని సార్లు ఆశ్చర్యం వేస్తుంది. అభిమానం అంటే ఇలాగే ఉంటుందేమో అనిపించేది. అయితే కొన్ని సార్లు అభిమానుల విపరీతమైన ప్రవర్తన చూస్తే కొంచెం ఇబ్బందిగా కూడా అనిపించేది. అయినా వారి ఆప్యాయత, అభిమానంలో ఉన్న నిజాయితీ మాత్రం అర్థమయ్యేది. విజయ్ సర్ అంటే నాకు కేవలం అభిమాన నటుడు మాత్రమే కాదు. ఆయన సినిమాలతో ముడిపడి ఉన్న ఎన్నో జ్ఞాపకాలు, భావోద్వేగాలు, నా జీవితంలోని అందమైన క్షణాలు ఉన్నాయి. ముఖ్యంగా నా నాన్నతో కలిసి గడిపిన సమయాలు గుర్తొస్తే, విజయ్ సర్ సినిమాలు నాకు మరింత ప్రత్యేకంగా అనిపిస్తాయి.చిన్నప్పటి నుంచి నేను, నాన్న కలిసి సినిమాలు చూడడం ఒక అలవాటుగా ఉండేది. కొత్తగా విజయ్ సర్ సినిమా విడుదలైతే, దాని గురించి ముందుగానే మాట్లాడుకునేవాళ్ళం. సినిమా ఎప్పుడు వస్తుంది, పాటలు ఎలా ఉన్నాయి అని ఇద్దరం ఆసక్తిగా చర్చించుకునేవాళ్ళం. సినిమా విడుదలైన తర్వాత వీలైనంత త్వరగా థియేటర్‌కి వెళ్లి చూసేవాళ్ళం. ఆ ప్రయాణం, థియేటర్‌లోని సందడి, సినిమా మొదలయ్యే ముందు ఉండే ఉత్సాహం ఇవన్నీ ఇప్పటికీ నా మనసులో సజీవంగా ఉన్నాయి.

సినిమా చూస్తున్నప్పుడు నాన్న ముఖంలో కనిపించే ఆనందం నాకు చాలా ఇష్టం. విజయ్ సర్ వస్తే థియేటర్ అంతా చప్పట్లతో మారుమోగిపోయేది. అప్పుడు నాన్న కూడా చిరునవ్వుతో నావైపు చూసేవారు. డాన్స్ సీన్ వచ్చినప్పుడు "చూడు ఎంత బాగా డాన్స్ చేస్తున్నాడో" అని చెప్పేవారు. ఫైట్ సీన్ వచ్చినప్పుడు హీరో ధైర్యాన్ని మెచ్చుకునేవారు. సినిమా పూర్తయ్యాక ఇంటికి వస్తూ కథ గురించి, పాటల గురించి, నటన గురించి చాలా సేపు మాట్లాడుకునేవాళ్ళం.ఆ రోజులు ఇప్పుడు నా జీవితంలో ఎంతో విలువైన జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి.కాలం గడిచింది. ఒక రోజు నా జీవితంలో ఊహించని విషాదం వచ్చింది. నాన్న ఇక నాతో లేరు. ఆ నిజాన్ని అంగీకరించడం

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

నాకు చాలా కష్టంగా అనిపించింది. ఇంట్లో ప్రతి మూల, ప్రతి వస్తువు, ప్రతి జ్ఞాపకం నాన్నని గుర్తు చేసేది. ఆయన లేని లోటు మాటల్లో చెప్పలేనిది.అయితే ఇప్పటికీ నేను విజయ్ సర్ సినిమా చూసినప్పుడల్లా నాన్న గుర్తుకు వస్తారు.సినిమా చూస్తుంటే, పక్కన నాన్న ఉన్నట్టుగా అనిపిస్తుంది. కొత్త పాట వస్తే ఆయన ఏమనేవారో ఊహిస్తాను. మంచి సీన్ వస్తే ఆయన స్పందన ఎలా ఉండేదో గుర్తు చేసుకుంటాను. కొన్నిసార్లు సినిమా చూస్తూ నవ్వుతాను, మరికొన్నిసార్లు కళ్లలో నీళ్లు తిరుగుతాయి.ఎందుకంటే నేను కేవలం ఒక సినిమా చూడడం కాదు; నా జీవితంలోని అందమైన జ్ఞాపకాలను మళ్లీ అనుభవిస్తున్నాను.

చాలామందికి ఒక హీరో అంటే వినోదం మాత్రమే కావచ్చు. కానీ నాకు విజయ్ సర్ సినిమాలు కుటుంబ బంధాన్ని గుర్తు చేసే ఒక మధురమైన జ్ఞాపకం. అవి నాన్నతో కలిసి గడిపిన సంతోషకరమైన క్షణాలను తిరిగి నా ముందుకు తీసుకొస్తాయి. అందుకే ప్రతి విజయ్ సర్ సినిమా నాకు ఒక కొత్త అనుభవం మాత్రమే కాదు, నా నాన్నతో మళ్లీ కొంత సమయం గడిపినట్టుగా అనిపించే ఒక భావోద్వేగ ప్రయాణం.నాన్న ఇప్పుడు నా పక్కన లేకపోయినా, ఆయనతో కలిసి చూసిన ఆ సినిమాలు, ఆ నవ్వులు, ఆ మాటలు, ఆ జ్ఞాపకాలు ఎప్పటికీ నాతోనే ఉంటాయి. విజయ్ సర్ తెరపై కనిపించిన ప్రతిసారీ, నా హృదయంలో నాన్న జ్ఞాపకం కూడా వెలుగుతుంది. అదే కారణంగా విజయ్ సర్ మీద ఉన్న అభిమానం నాకు కేవలం ఒక నటుడి పట్ల ఉన్న ఇష్టం కాదు అది నా నాన్నతో ముడిపడిన ఒక అందమైన అనుబంధం, జీవితాంతం నా మనసులో నిలిచిపోయే ఒక మధురమైన జ్ఞాపకం.

విజయ్ సర్ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత నేను ఆయన ప్రచార కార్యక్రమాలను ఎంతో ఆసక్తిగా గమనించాను. ఒక అభిమానిగా ఆయన సభలు, ప్రజలతో కలిసే విధానం, మాట్లాడే తీరు, ప్రజల పట్ల చూపించే ఆప్యాయత అన్నింటినీ జాగ్రత్తగా గమనించేదాన్ని. అయితే నన్ను ఎక్కువగా ఆకట్టుకున్నది ఆయన రాజకీయ ప్రసంగాలు మాత్రమే కాదు, ప్రచార సమయంలో ఆయన ప్రదర్శించిన చిన్న చిన్న మానవీయ హావభావాలు.ఎందుకంటే కొన్నిసార్లు ఒక వ్యక్తి గొప్పతనం అతను చెప్పే మాటల్లో కాకుండా, అతను చేసే చిన్న చిన్న పనుల్లో కనిపిస్తుంది.ప్రచార యాత్రల్లో వేలాది మంది అభిమానులు ఆయన కోసం ఎదురు చూసేవారు. అటువంటి సందర్భాల్లో అభిమానులు ఇచ్చిన బహుమతులను ఆయన స్వీకరించే విధానం నన్ను ఎంతో కదిలించింది. చాలామంది నాయకులు లేదా ప్రముఖులు భద్రతా కారణాల వల్ల అభిమానులు ఇచ్చే వస్తువులను

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

పట్టించుకోకపోవచ్చు. కానీ విజయ్ సర్ మాత్రం అభిమానుల భావోద్వేగాలను గౌరవించే ప్రయత్నం చేస్తున్నట్లు అనిపించేది.

ఒకసారి ప్రచార కార్యక్రమంలో జరిగిన సంఘటన నాకు ఇప్పటికీ స్పష్టంగా గుర్తుంది. అభిమానుల మధ్య నుంచి ఒక వ్యక్తి గాగుల్స్ ను విజయ్ సర్ వైపు విసిరాడు. విజయ్ సర్ ఆ కళ్లద్దాలను అందుకుని, వెంటనే వాటిని పెట్టుకుని విజయ్ సర్ ఒక్కసారిగా వెనక్కి తిరిగి, ఆ కళ్లద్దాలు ఇచ్చిన అభిమాని వైపు చూసి చేతిని ఊపాడు. ఆ చిన్న చర్యలో ఎంత అభిమానం, ఎంత గౌరవం దాగి ఉందో నాకు అనిపించింది. వేలాది మంది మధ్య ఉన్న ఒక అభిమాని భావాన్ని గుర్తించి, అతనికి స్పందించడం చాలా ప్రత్యేకమైన విషయం.అలాంటి సంఘటనలు ఒకటి కాదు, ఎన్నో చూశాను. చిన్న పిల్లలను చూసి ఆప్యాయంగా పలకరించడం, వృద్ధుల దగ్గరకు వెళ్లి నమస్కారం చేయడం, అభిమానులు చెప్పే మాటలను ఓపికగా వినడం, జనాల్లో ఉన్నప్పుడు కూడా చిరునవ్వు కోల్పోకపోవడం ఇలాంటి ఎన్నో సందర్భాలు నా హృదయాన్ని తాకాయి.

ఒక అభిమానిగా నేను ఆయనను కేవలం ఒక నటుడిగా మాత్రమే చూడలేదు. ప్రజల అభిమానాన్ని గౌరవించే వ్యక్తిగా కూడా చూశాను. ఆయన ప్రతి చిన్న హావభావం వెనుక అభిమానుల పట్ల ఉన్న అనుబంధం కనిపించేది. అందుకే ఆయన ప్రచార కార్యక్రమాలను చూస్తున్నప్పుడు రాజకీయాల కంటే ఎక్కువగా మానవత్వం కనిపించేది.ప్రజల అభిమానాన్ని పొందడం ఒక విషయం అయితే, ఆ అభిమానాన్ని గౌరవించడం మరో విషయం. విజయ్‌లో నాకు ఎక్కువగా నచ్చింది అదే. అభిమానులు ఆయనను ఎంతగా అభిమానిస్తారో, ఆయన కూడా ఆ అభిమానాన్ని అంతే విలువైనదిగా భావిస్తున్నట్లు అనిపించేది. వేలాది మంది మధ్య ఉన్న ఒక సాధారణ అభిమాని భావోద్వేగాన్ని కూడా గుర్తించి స్పందించడానికి ప్రయత్నించడం ఆయన వ్యక్తిత్వంలో ఉన్న ప్రత్యేకతగా నాకు కనిపించింది.

ప్రచార సభల్లో ఆయన వేదికపై మాట్లాడుతున్నప్పుడు మాత్రమే కాదు, సభ ముగిసిన తర్వాత ప్రజల వైపు చూసి చేతులు ఊపే విధానం, చిన్న పిల్లలను చూసి చిరునవ్వు చిందించడం, వృద్ధులను గౌరవంగా పలకరించడం, అభిమానులు పిలిచినప్పుడు వారివైపు తిరిగి చూడడం వంటి చిన్న చిన్న విషయాలు కూడా నా హృదయాన్ని తాకాయి. ఇవి రాజకీయ వ్యూహాల్లా కాకుండా సహజమైన స్పందనలుగా అనిపించేవి.కొన్నిసార్లు నేను టీవీలో ఆ దృశ్యాలను చూస్తూ ఉండగా, ఆయన ఒక ప్రముఖ నటుడు అనే విషయాన్నే మర్చిపోయేదాన్ని. ప్రజల మధ్య ఉన్నప్పుడు

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

ఆయన ప్రవర్తనలో ఒక సరళత, ఒక వినయం కనిపించేది. అభిమానులు చూపిస్తున్న అభిమానాన్ని ఆయన ఆస్వాదిస్తున్నట్టే కాకుండా, దానికి కృతజ్ఞత వ్యక్తం చేస్తున్నట్లు కూడా అనిపించేది.అందుకే ఆయన గురించి ఆలోచించినప్పుడు నాకు కేవలం సినిమాలు మాత్రమే గుర్తుకు రావు. ఆయన నటించిన పాత్రలు మాత్రమే కాదు, ప్రజలతో కలిసిపోయే ఆ స్వభావం కూడా గుర్తుకు వస్తుంది. ఒక వ్యక్తి గొప్పతనం అతని విజయాల్లో మాత్రమే కాదు, తనను అభిమానించే వారిని ఎలా గౌరవిస్తాడన్న విషయంలో కూడా కనిపిస్తుంది. విజయ్ సర్ లో నేను చూసిన గొప్ప లక్షణం అదే.బహుశా అందుకే ఆయనపై ఉన్న నా అభిమానం సంవత్సరాలు గడిచినా తగ్గలేదు. ప్రతి సినిమా, ప్రతి ఇంటర్వ్యూ, ప్రతి ప్రజా కార్యక్రమం వెనుక నాకు ఒకే విషయం కనిపించేది ప్రజల భావనలను విలువైనవిగా భావించే మనిషి. ఆ భావననే ఆయనను నాకు కేవలం ఒక హీరోగా కాకుండా, హృదయానికి దగ్గరైన వ్యక్తిగా మార్చింది.ఆయన గురించి వచ్చిన ప్రతి వార్తను నేను ఆసక్తిగా చూడడానికి, ఆయన విజయాలను చూసి ఆనందపడడానికి, ఆయన ఎదుర్కొనే సవాళ్లను చూసి ఆందోళన చెందడానికి కారణం కూడా అదే. ఎందుకంటే నా దృష్టిలో విజయ్ అనేది కేవలం ఒక పేరు కాదు; నా జ్ఞాపకాలతో, నా భావోద్వేగాలతో, నా అభిమానంతో ముడిపడిన ఒక ప్రత్యేకమైన అనుభూతి.కొన్నిసార్లు ఒక పెద్ద ప్రసంగం కంటే, ఒక చిన్న చిరునవ్వు ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఒక గొప్ప హామీ కంటే, ఒక చిన్న ఆప్యాయత మనసును ఎక్కువగా తాకుతుంది. విజయ్ సర్ ప్రచార కార్యక్రమాల్లో నేను చూసినవి కూడా అలాంటివే. అందుకే ఆ దృశ్యాలు ఇప్పటికీ నా మనసులో చెరగని జ్ఞాపకాలుగా నిలిచిపోయాయి. ఆయన చేసిన ఆ చిన్న చిన్న చర్యలు ఒక అభిమానిగా నా హృదయాన్ని కదిలించాయి, ఆయనపై ఉన్న అభిమానాన్ని మరింత పెంచాయి.

కాలేజీలో నా పనుల్లో బిజీగా ఉండగా, ఒక్కసారిగా ఒక విద్యార్థి ఎంతో ఉత్సాహంగా నా దగ్గరకు పరుగెత్తుకుంటూ వచ్చాడు. అతని ముఖంలో ఆనందం స్పష్టంగా కనిపిస్తోంది. ఊపిరి కూడా సరిగా పీల్చుకోకుండా, మేడం, తమిళనాడు ఎన్నికల్లో విజయ్‌కి 108 సీట్లు వచ్చాయి తెలుసా? విజయ్ గెలిచేశారు. ఇక సీఎం విజయ్! అని చెప్పాడు.ఆ మాటలు విన్న క్షణంలో నాకు ఏమైందో అర్థం కాలేదు. కొన్ని సెకన్ల పాటు నేను ఆశ్చర్యంగా అతని ముఖం వైపు చూస్తూ ఉండిపోయాను. నా హృదయం ఆనందంతో నిండిపోయింది. ఎంతోకాలంగా అభిమానిస్తున్న ఒక నటుడి పేరు ఇలా రాజకీయ విజయంతో వినిపించడం నాకు చాలా సంతోషాన్ని కలిగించింది.అవునా! అయితే మనం పార్టీ చేసుకుందాం అని నేనూ నవ్వుతూ చెప్పాను.ఆ సమయంలో నేను ఒక అధ్యాపకురాలిగా

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

కాదు, ఒక సాధారణ అభిమానిగా స్పందించాను.ఆ రోజు నాకు ఎందుకు అంత ప్రత్యేకంగా అనిపించిందంటే, అది కేవలం ఒక ఎన్నికల ఫలితం గురించి విన్న ఆనందం మాత్రమే కాదు. నేను అభిమానించిన నటుడి గురించి వచ్చిన ఒక పెద్ద వార్త కావడం కూడా కారణం. ఎన్నో సంవత్సరాలుగా తెరపై చూసిన వ్యక్తి ప్రజల మధ్య నాయకుడిగా నిలుస్తున్నాడనే భావన నాలో గర్వాన్ని కలిగించింది.ఆ క్షణంలో నా మనసు మరో జ్ఞాపకానికి వెళ్లిపోయింది. నాన్నతో కలిసి చూసిన విజయ్ సర్ సినిమాలు గుర్తొచ్చాయి. కొత్త సినిమా విడుదలైనప్పుడు నాన్నతో కలిసి చూసిన రోజులు, సినిమా అయిపోయిన తర్వాత చేసిన చర్చలు, విజయ్ సర్ డాన్స్ గురించి, నటన గురించి మాట్లాడుకున్న సందర్భాలు అన్నీ ఒక్కసారిగా నా కళ్లముందు మెదిలాయి.నాన్న ఇప్పుడు నాతో లేకపోయినా, ఆ వార్త విన్న క్షణంలో ఆయన నా పక్కనే ఉన్నట్టుగా అనిపించింది. చూడు, విజయ్ గురించి ఎంత పెద్ద వార్త వచ్చింది అని నాన్న చెప్పినట్టుగా అనిపించింది. అందుకే ఆ ఆనందం నాకు మరింత ప్రత్యేకంగా అనిపించింది.ఆ రోజు మొత్తం నేను పనులు చేస్తున్నప్పటికీ, నా మనసులో మాత్రం అదే వార్త తిరుగుతూనే ఉంది. ఇంటికి వెళ్లే ప్రయాణంలో ఉన్నా, నా ఆలోచనలు మళ్లీ మళ్లీ విజయ్ సర్ గురించే వెళ్తున్నాయి. ఒక అభిమానిగా ఆ క్షణం నాకు గర్వాన్ని, సంతోషాన్ని, ఉత్సాహాన్ని కలిగించింది.కొన్నిసార్లు మనకు ఇష్టమైన వ్యక్తి సాధించిన విజయం, మన సొంత విజయంలా అనిపిస్తుంది. ఆ రోజు నాకు కూడా అచ్చం అలాగే అనిపించింది.

సాధారణంగా మే నెల వచ్చిందంటే మా కాలేజీలో చాలా రోజుల పాటు సెలవులు ఉండేవి. . కానీ ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. ప్రజాపాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించాల్సి ఉండటంతో మాకు కేవలం ఐదు రోజుల సెలవులు మాత్రమే ఇచ్చారు. ఆ తర్వాత మళ్లీ వారం రోజుల పాటు కాలేజీకి హాజరు కావాలని యాజమాన్యం సూచించింది. సెలవులు మొదలైన మొదటి రోజే నా మనసు పూర్తిగా ఒకే విషయంపై నిలిచిపోయింది. కాలేజీ నుంచి ఇంటికి చేరుకున్న వెంటనే బ్యాగ్ పక్కన పెట్టి టీవీ ఆన్ చేశాను. సాధారణంగా నేను వార్తలు ఎక్కువగా చూడను. ముఖ్యమైన బులెటిన్ మాత్రమే చూసేదాన్ని. కానీ ఆ రోజు మాత్రం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. టీవీ ఆన్ చేసిన వెంటనే ఒక వార్తా ఛానల్‌లో ఎన్నికల విశ్లేషణ కనిపించింది. అక్కడ విజయ్ సర్ గురించే చర్చ జరుగుతోంది. మరో ఛానల్ మార్చాను. అక్కడ కూడా అదే విషయం. ఇంకో ఛానల్‌లో రాజకీయ విశ్లేషకులు విజయ్ భవిష్యత్తు గురించి మాట్లాడుతున్నారు. మరో చోట అభిమానుల సంబరాలు, ఇంకో చోట ఎన్నికల గణాంకాలు. నేను ఏ ఛానల్ పెట్టినా,ఎక్కడ చూసినా ఒకే పేరు వినిపిస్తోంది

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

విజయ్. ఒక క్షణం నాకు ఆశ్చర్యంగా అనిపించింది. సినిమా తెరపై చూసే ఒక నటుడు ఇప్పుడు దేశవ్యాప్తంగా రాజకీయ చర్చలకు కేంద్రబిందువుగా మారడం నిజంగా విశేషంగా అనిపించింది. వార్తా వాచకులు, రాజకీయ విశ్లేషకులు, సీనియర్ నాయకులు, సామాన్య ప్రజలు—అందరి మాటల్లోనూ విజయ్ సర్ పేరు వినిపిస్తోంది.

కొద్దిసేపటికే నేను ఛానల్స్ మార్చడం కూడా మర్చిపోయాను. ప్రతి చర్చను ఆసక్తిగా వినడం ఆరంభించాను. ఎన్నికల ఫలితాలపై వచ్చిన ప్రతి సమాచారం తెలుసుకోవాలనే ఆసక్తి పెరిగింది. ఒక ఛానల్‌లో విజయ్ సర్ రాజకీయ ప్రయాణం గురించి ప్రత్యేక కథనం చూపిస్తే, మరో ఛానల్‌లో ఆయన సాధించిన ప్రజాదరణ గురించి చర్చిస్తున్నారు. కొన్నిచోట్ల అభిమానుల ఆనందోత్సాహాలను చూపిస్తుంటే, మరికొన్ని చోట్ల రాజకీయ సమీకరణాలను విశ్లేషిస్తున్నారు.ఆ రోజు నేను దాదాపు టీవీ ముందే కూర్చున్నాను. సమయం ఎలా గడిచిపోయిందో కూడా తెలియలేదు. ప్రతి కొత్త వార్తతో నా ఆసక్తి మరింత పెరుగుతోంది. విజయ్ పేరు కేవలం తమిళనాడులోనే కాదు, దేశవ్యాప్తంగా మారుమోగుతున్నట్లుగా నాకు అనిపించింది. జాతీయ స్థాయి ఛానల్స్ కూడా ఆయన గురించే చర్చించడం చూస్తుంటే, ఒక అభిమానిగా నా మనసులో గర్వం కలిగింది.అప్పుడు నాకు ఒక ఆలోచన వచ్చింది. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలను అలరించిన ఒక నటుడు, ఇప్పుడు ప్రజల ఆశలు, అంచనాలు, చర్చలకు కేంద్రంగా మారాడు. ఆయన గురించి మాట్లాడుతున్న వారి సంఖ్యను చూస్తుంటే, ఇది కేవలం ఒక వ్యక్తి విజయమే కాదు, ఆయనపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి ప్రతిబింబంలా అనిపించింది.

ఆ ఐదు రోజుల సెలవులు నాకు సాధారణ సెలవుల్లా అనిపించలేదు. ప్రతి రోజు ఉదయం లేచినప్పటి నుంచి పడుకునే వరకు నా మనసులో ఒకే ఆసక్తి—విజయ్ సర్ గురించి కొత్తగా ఏమి జరుగుతోంది? టీవీ తెరపై కనిపిస్తున్న ప్రతి వార్తను ఆసక్తిగా గమనిస్తూ, ఒక అభిమానిగా నేను కూడా ఆ రాజకీయ పరిణామాల్లో భాగమైనట్టే అనుభూతి చెందాను. ఆ రోజుల్లో వార్తలు మాత్రమే కాదు, నా భావోద్వేగాలు కూడా విజయ్ చుట్టూనే తిరుగుతున్నాయి.ఆ దృశ్యాలు చూస్తుంటే నా హృదయం ఆనందంతో నిండిపోయింది. టీవీ తెరపై కనిపిస్తున్న ప్రతి వార్త, ప్రతి చర్చ, ప్రతి విశ్లేషణ నా మనసులో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ఎన్నో సంవత్సరాలుగా వెండితెరపై తన నటనతో, డాన్స్ తో, వ్యక్తిత్వంతో కోట్లాది మంది అభిమానుల అభిమానాన్ని సంపాదించిన వ్యక్తి ఇప్పుడు ప్రజల మధ్య ఒక నాయకుడిగా నిలుస్తున్నాడనే భావన నాకు ఎంతో ప్రత్యేకంగా అనిపించింది.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

ఒకప్పుడు థియేటర్లలో అభిమానులు చప్పట్లు కొట్టేవారు. ఆయన పాటలకు డాన్స్ చేసేవారు. ఆయన డైలాగ్‌లను మళ్లీ మళ్లీ చెప్పుకునేవారు. ఇప్పుడు అదే ప్రజలు ఆయన గురించి రాజకీయ చర్చలు చేస్తున్నారు. ఇది కేవలం ఒక నటుడి ప్రయాణం కాదు, ఒక వ్యక్తి ప్రజల హృదయాల్లో సంపాదించుకున్న స్థానం ఎంత గొప్పదో చూపించే ప్రయాణంలా నాకు అనిపించింది.

మొదటిసారిగా ఎన్నికల బరిలోకి దిగిన వ్యక్తి ఇంత పెద్ద విజయాన్ని సాధించడం అంటే అది సాధారణ విషయం కాదని నేను భావించాను. దాని వెనుక కృషి, ప్రజలతో ఏర్పరచుకున్న అనుబంధం, అభిమానుల ఆప్యాయత, సమాజం పట్ల బాధ్యతాభావం, సేవ చేయాలనే సంకల్పం ఉండాలని నాకు అనిపించింది. అందుకే ఈ విజయాన్ని చూస్తుంటే అది కేవలం ఎన్నికల ఫలితం మాత్రమే కాదు, ప్రజలు వ్యక్తపరిచిన విశ్వాసానికి నిదర్శనంగా అనిపించింది.ఆ వార్తలు చూస్తున్నంతసేపూ నాకు నా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తూనే ఉన్నాయి. నాన్నతో కలిసి విజయ్ సర్ సినిమాలు చూసిన రోజులు, సినిమా ముగిసిన తర్వాత ఆయన గురించి మాట్లాడుకున్న సందర్భాలు, ఆయన డాన్స్ కి మేమిద్దరం మురిసిపోయిన క్షణాలు ఒక్కొక్కటిగా గుర్తుకు వచ్చాయి. ఆ సమయంలో నాన్న నా పక్కన ఉంటే ఎంత సంతోషపడేవారో అనిపించింది. విజయ్ సర్ గురించి వచ్చిన ప్రతి వార్తను ఆసక్తిగా చూసేవారేమో అనిపించింది.

కొన్నిసార్లు మనం అభిమానించే వ్యక్తి సాధించిన విజయం మన జీవితానికి నేరుగా సంబంధం లేకపోయినా, అది మనకు వ్యక్తిగత ఆనందాన్ని ఇస్తుంది. ఎందుకంటే ఆ వ్యక్తితో మన జ్ఞాపకాలు, మన భావోద్వేగాలు, మన జీవితంలోని కొన్ని అందమైన క్షణాలు ముడిపడి ఉంటాయి. నాకు కూడా అచ్చం అలాగే అనిపించింది. విజయ్ గురించి వస్తున్న ప్రతి వార్తలో నేను కేవలం ఒక రాజకీయ నాయకుడి ప్రయాణాన్ని మాత్రమే చూడలేదు; నా చిన్ననాటి జ్ఞాపకాలను, నాన్నతో గడిపిన సంతోషకరమైన క్షణాలను, ఒక అభిమానిగా గడిపిన ఎన్నో సంవత్సరాలను కూడా చూసాను.ఆ రోజు నా మనసు ప్రశాంతంగా లేదు. ఆనందం, ఉత్సాహం, ఆశ, గర్వం అన్ని భావాలు కలగలిసి ఉన్నాయి. ఒక అభిమానిగా నేను అనుభవించిన ఆ భావాన్ని మాటల్లో పూర్తిగా చెప్పడం కష్టం. కానీ ఒక విషయం మాత్రం స్పష్టంగా అనిపించింది—జీవితంలో కొందరు వ్యక్తులు కేవలం నటులుగా లేదా ప్రముఖులుగా మాత్రమే ఉండరు; వారు మన జ్ఞాపకాలలో, మన భావోద్వేగాలలో, మన జీవిత కథలో ఒక భాగంగా మారిపోతారు. నాకు విజయ్ కూడా అలాంటి వ్యక్తే. ఆయన గురించి వినిపించే ప్రతి మంచి వార్త నా హృదయాన్ని తాకుతుంది. ఎందుకంటే ఆ వార్తలతో పాటు నా

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

జీవితంలోని ఎన్నో మధురమైన జ్ఞాపకాలు కూడా మళ్లీ సజీవమవుతాయి.ఆ రాత్రంతా టీవీలో వస్తున్న వార్తలు చూస్తూ, ఒక అభిమానిగా గర్వపడుతూ గడిపాను. నేను చూసిన సినిమాల హీరో ఇప్పుడు ప్రజల నాయకుడిగా ఎదిగాడనే భావన నాలో ఒక ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగించింది. ఆ రోజు నాకు చాలా కాలం గుర్తుండిపోయే రోజుగా మారిపోయింది.

సాధారణంగా నేను ఈటీవీలో వార్తలు మాత్రమే చూసేదాన్ని. కానీ ఆ ఎన్నికల ఫలితాల తర్వాత నా అలవాటు పూర్తిగా మారిపోయింది. మరుసటి రోజు ఉదయం నుంచే ఒక్క ఛానల్ కాకుండా అన్ని న్యూస్ ఛానల్స్ మార్చి మార్చి చూస్తూ కూర్చున్నాను. ఎక్కడ చూసినా విజయ్ గురించే చర్చలు, విశ్లేషణలు, రాజకీయ సమీకరణాలే కనిపిస్తున్నాయి.మొదట్లో నాకు ఎలాంటి సందేహం లేదు. అంత పెద్ద విజయాన్ని సాధించిన తర్వాత ఆయన సులభంగానే సీ.ఎం అవుతారని అనుకున్నాను. ఎన్నికల ఫలితాలు చూసిన మొదటి రోజు నా మనసులో ఉన్న భావన కూడా అదే. ప్రజలు ఇంత భారీ స్థాయిలో మద్దతు ఇచ్చిన తర్వాత ఇక మిగిలింది కేవలం అధికారిక ప్రకటన మాత్రమేనని అనిపించింది. ఒక అభిమానిగా నేను కూడా ఆనందంతో నిండిపోయాను.కానీ రోజులు గడుస్తున్న కొద్దీ పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపించడం ఆరంభమైంది. రాజకీయాలు సినిమాల్లా సూటిగా ఉండవని అప్పుడు నాకు అర్థమైంది. ప్రతి గంటకు రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి. ఉదయం వచ్చిన వార్త మరి కొద్ది సేపటికి మారిపోతోంది. ఒక పార్టీ మద్దతు ఇస్తుందన్న వార్త వస్తే, కొద్దిసేపటికే అదే పార్టీ మరో ప్రకటన చేస్తోంది. ఒక నాయకుడు ఒక మాట చెబితే, మరొక నాయకుడు దానికి భిన్నంగా స్పందిస్తున్నాడు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే నా మనసులో కూడా ఆందోళన పెరుగుతూ వచ్చింది.

టీవీ ముందు కూర్చొని వార్తలు చూస్తున్న ప్రతి క్షణం ఉత్కంఠగా మారిపోయింది. రాజకీయ విశ్లేషకులు ఒక్కో ఛానల్‌లో ఒక్కో అంచనా చెబుతున్నారు. కొందరు విజయ్‌కు ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఉందని చెబితే, మరికొందరు సంఖ్యాబలం ఇంకా సరిపోదని అంటున్నారు. ఇంకొందరు మిత్రపక్షాల నిర్ణయాలపై అంతా ఆధారపడి ఉందని విశ్లేషిస్తున్నారు. ఎవరి మాట నమ్మాలో, ఏ వార్త నిజమో అర్థం కాక నేను గందరగోళానికి గురయ్యాను.ఆ ఐదు రోజుల సెలవుల్లో నేను చేసిన ప్రధాన పని టీవీ చూడడమే అనిపించింది. ఉదయం లేచిన వెంటనే వార్తలు, మధ్యాహ్నం వార్తలు, ప్రత్యేక చర్చలు—అన్నీ ఆసక్తిగా గమనించాను. కొన్నిసార్లు ఆశ కలిగించే వార్తలు వస్తే నా ముఖంలో చిరునవ్వు కనిపించేది. మరికొన్నిసార్లు ప్రతికూల వార్తలు వస్తే మనసు భారంగా మారేది. ఒక

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

అభిమానిగా నేను అనుభవిస్తున్న భావోద్వేగాలు కూడా రాజకీయ పరిస్థితుల మాదిరిగానే క్షణక్షణానికి మారుతున్నాయి.విజయ్ సీ.ఎం.అవుతారా? అనే ప్రశ్న అప్పటికి కేవలం మీడియా చర్చ మాత్రమే కాదు, నా మనసులో కూడా నిరంతరం తిరుగుతున్న ప్రశ్నగా మారిపోయింది. ప్రతి కొత్త వార్తతో నా ఆశలు పెరుగుతున్నాయి, మళ్లీ తగ్గుతున్నాయి. టీవీ తెరపై కనిపిస్తున్న సంఖ్యలు, రాజకీయ లెక్కలు, మద్దతు ప్రకటనలు అన్నీ నాకు వ్యక్తిగతంగా సంబంధించిన విషయాల్లా అనిపించాయి.

అప్పుడు నాకు ఒక విషయం అర్థమైంది. అభిమానం అనేది కేవలం సినిమాలు చూసి చప్పట్లు కొట్టడం మాత్రమే కాదు. మనం అభిమానించే వ్యక్తి సంతోషపడితే మనం సంతోషపడటం, అతను కష్టాల్లో ఉంటే మనం ఆందోళన చెందడం కూడా అభిమానంలో భాగమే. అందుకే ఆ రోజుల్లో రాజకీయ విశ్లేషకుల కంటే ఎక్కువగా నేను టెన్షన్ పడుతున్నానేమో అనిపించింది.ఇంట్లో ఉన్న ఆ ఐదు రోజులూ నేను దాదాపుగా విజయ్ సర్ గురించే ఆలోచించసాగాను. ఉదయం లేచిన వెంటనే టీవీ ఆన్ చేయడం, పడుకునే వరకు వార్తలు చూడడం నా దినచర్యగా మారిపోయింది. ఒక అభిమానిగా నా మనసులో తెలియని ఆందోళన మొదలైంది. ఫలితాల్లో అద్భుతమైన విజయాన్ని సాధించినా, సీఎం పదవికి అవసరమైన సంఖ్యా బలం ఇంకా పూర్తిగా ఖరారు కాలేదన్న వార్తలు వినిపిస్తున్నాయి.

తమిళ రాజకీయాల్లో లెక్కలు క్షణక్షణానికి మారిపోతున్నాయి. ఐదు నిమిషాలకు ఒకసారి కొత్త వార్త తెరపై ప్రత్యక్షమవుతోంది. ఎవరు ఎవరికి మద్దతు ఇస్తారు?ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఎవరికి ఉంది?స్వతంత్ర ఎమ్మెల్యేల నిర్ణయం ఏమిటి? వంటి ప్రశ్నలతో మీడియా మొత్తం హోరెత్తిపోతోంది.ఒక ఛానల్‌లో ఒక రాజకీయ విశ్లేషకుడు విజయ్‌కు అనుకూలంగా పరిస్థితులు ఉన్నాయని చెబుతుంటే, మరో ఛానల్‌లో మరో విశ్లేషకుడు ఇంకా చాలా దూరం ప్రయాణం మిగిలి ఉందని చెబుతున్నాడు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే రాజకీయాలు ఎంత సంక్లిష్టంగా ఉంటాయో నాకు అర్థమైంది.ప్రతి వార్తా ఛానల్ తమ వద్ద ఉన్న ప్రత్యేక సమాచారం అంటూ కొత్త కొత్త కథనాలను ప్రసారం చేస్తోంది.ఎక్కడో ఒక చోట మద్దతు లభించే అవకాశాల గురించి చెబుతున్నారు. ఇంకొక చోట ప్రత్యర్థి పార్టీల వ్యూహాల గురించి చర్చిస్తున్నారు.ప్రత్యేక డిబేట్లలో రాజకీయ నాయకులు, విశ్లేషకులు, జర్నలిస్టులు గంటల తరబడి వాదనలు వినిపిస్తున్నారు. ఆ చర్చలు వింటుంటే నా ఉత్కంఠ మరింత పెరుగుతోంది.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

కొన్నిసార్లు స్క్రీన్‌పై కనిపించే సంఖ్యలను చూస్తూ నేనూ లెక్కలు వేసుకోవడం ఆరంభించాను. ఎన్ని సీట్లు ఉన్నాయి? ఇంకా ఎన్ని కావాలి? ఎవరి మద్దతు లభిస్తే మెజారిటీ వస్తుంది? అనే ప్రశ్నలు నా మనసులో తిరుగుతూనే ఉన్నాయి. రాజకీయాలపై పెద్దగా ఆసక్తి లేని నేను కూడా ఆ రోజుల్లో ప్రతి చిన్న పరిణామాన్ని గమనించే స్థితికి చేరుకున్నాను.ఒక అభిమానిగా నాకు ఆ పరిస్థితి చాలా భావోద్వేగంగా అనిపించింది. ఎందుకంటే నేను కేవలం రాజకీయ వార్తలను మాత్రమే చూడడం లేదు. ఎన్నో సంవత్సరాలుగా అభిమానిస్తున్న వ్యక్తి జీవితంలో ఒక కీలకమైన మలుపును చూస్తున్నాను. ఆయన భవిష్యత్తు ఏ దిశగా వెళ్తుందో తెలుసుకోవాలనే ఆతురత నాలో పెరుగుతూనే ఉంది.ప్రతి న్యూస్ వినిపించినప్పుడు నా గుండె వేగంగా కొట్టుకునేది. ఒక సానుకూల వార్త వస్తే ముఖంలో చిరునవ్వు మెరిసేది. ప్రతికూల వార్త వస్తే మనసులో ఆందోళన పెరిగేది. ఆ రోజులలో నేను వార్తలను చూడలేదు; ప్రతి వార్తను జీవించాను. టీవీ ముందు కూర్చుని విజయాన్ని కోరుకునే ఒక అభిమానిగా ప్రతి రాజకీయ పరిణామాన్ని అనుభవించాను.

ఆ సమయంలో నాకు ఒక విషయం స్పష్టంగా అర్థమైంది. అభిమానానికి అసలు అర్థం మనం అభిమానించే వ్యక్తి విజయాన్ని మన విజయంగా భావించడం. అందుకే తమిళనాడులో జరుగుతున్న రాజకీయ చర్చలు వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న నన్ను కూడా అంతగా ప్రభావితం చేశాయి. ఆ కొన్ని రోజులు నా మనసులో ఆశ, ఉత్కంఠ, ఆందోళన, ఆనందం అన్నీ కలగలిసి ఒక మరపురాని అనుభవంగా మిగిలిపోయాయి.అన్నిటికంటే ఎక్కువగా వినిపిస్తున్న ప్రశ్న ఒక్కటే తమిళనాడు సీఎం విజయ్ సర్ అవుతారా?ఆ ప్రశ్న నిజంగానే అందరి మనసులను తొలిచి వేస్తోంది.విజయ్ సీఎం అవుతారా? అనే ప్రశ్న కేవలం ఒక రాజకీయ ప్రశ్నగా మాత్రమే మిగలలేదు. అది ప్రజల మధ్య చర్చగా, అభిమానుల ఆశగా, మీడియా ప్రధాన అంశంగా మారిపోయింది. ఎక్కడ చూసినా అదే చర్చ. టీవీ ఛానళ్లలో అదే విశ్లేషణ. సోషల్ మీడియాలో అదే వాదనలు. అందరి చూపు ఒకే విషయంపై నిలిచిపోయింది.నేను అయితే ఒక అభిమానిగా చాలా బాధపడ్డాను. ప్రజలు ఇంత భారీగా ఆదరించి, మొదటిసారి ఎన్నికల్లోనే అద్భుతమైన ఫలితాన్ని అందించిన వ్యక్తి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోతే ఎంత బాధగా ఉంటుందో అని ఆలోచించాను. ప్రజల, అభిమానాన్ని, విశ్వాసాన్ని సంపాదించడం ఎంత కష్టమో నాకు తెలుసు. అలాంటి విశ్వాసాన్ని పొందిన వ్యక్తి చివరి క్షణంలో లక్ష్యానికి చేరుకోలేకపోతే అది ఆయనకే కాదు, ఆయనను నమ్మిన లక్షలాది మందికి కూడా నిరాశ కలిగించే విషయమే అనిపించింది.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

టీవీ ముందు కూర్చొని వార్తలు చూస్తున్న ప్రతిసారి నా మనసులో ఒకే ఆలోచన తిరుగుతూనే ఉండేది. ఇన్ని సంవత్సరాలుగా ప్రజల మధ్య తిరిగిన వ్యక్తి, తన అభిమానుల ఆప్యాయతను సామాజిక శక్తిగా మార్చుకున్న వ్యక్తి, ఇంత గొప్ప విజయాన్ని సాధించిన తర్వాత కూడా ఇంకా అనిశ్చితిలో ఉండాల్సి రావడం ఎందుకో అని అనిపించేది. రాజకీయాల గణితం చాలా భిన్నంగా ఉంటుందని తెలిసినా, నా మనసు మాత్రం భావోద్వేగాలతోనే ఆలోచించేది.కొన్నిసార్లు నాకు నాన్న గుర్తొచ్చేవారు. ఆయన ఉంటే ఈ పరిస్థితిని ఎలా విశ్లేషించేవారో అనిపించేది. మేమిద్దరం కలిసి టీవీ ముందు కూర్చొని ప్రతి వార్తను చర్చించుకునే వాళ్లమేమో అనిపించేది. ఆ జ్ఞాపకాలు నా మనసును మరింత సున్నితంగా మార్చేవి. అందుకే విజయ్ గురించి వస్తున్న ప్రతి వార్త నాకు సాధారణ రాజకీయ వార్తగా కాకుండా, నా వ్యక్తిగత భావోద్వేగాలతో ముడిపడిన విషయంగా అనిపించేది.

ఒకవైపు ఆశ ఉంది. ప్రజలు ఇచ్చిన మద్దతు చివరికి ఫలిస్తుందనే నమ్మకం ఉంది. మరోవైపు భయం కూడా ఉంది. రాజకీయ సమీకరణాలు ఎప్పుడు ఎలా మారిపోతాయో తెలియని పరిస్థితి కనిపిస్తోంది. ఈ రెండు భావాల మధ్య నా మనసు ఊగిసలాడుతోంది.అయితే ఒక విషయం మాత్రం నాకు స్పష్టంగా అనిపించింది. ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా, ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించడం చాలా పెద్ద విజయం. ఓటు వేయడానికి ముందు లక్షలాది మంది ఒక వ్యక్తిని నమ్మడం, ఆయనపై ఆశలు పెట్టుకోవడం, ఆయనకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించుకోవడం సాధారణ విషయం కాదు. అలాంటి విశ్వాసాన్ని పొందిన వ్యక్తి ఇప్పటికే ఒక చరిత్రను సృష్టించినట్టే అని నేను భావించాను.అందుకే ఆ రోజుల్లో నేను కేవలం రాజకీయ పరిణామాలను మాత్రమే గమనించలేదు. ఒక అభిమానిగా ఆశతో ఎదురుచూశాను, ఆందోళనతో వార్తలు చూశాను, కొన్నిసార్లు నిరాశ చెందాను, మళ్లీ ఆశను కూడగట్టుకున్నాను. ఆ అనుభూతులు ఇప్పటికీ నా జ్ఞాపకాలలో చెరగని ముద్రగా నిలిచిపోయాయి.అప్పుడే నాకు రాజకీయాల అసలు గణితం అర్థమైంది. కేవలం ఎక్కువ సీట్లు గెలవడం సరిపోదు; ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే శాసనసభలో మెజారిటీ అవసరం. ఆ సంఖ్య 118 అని వార్తల్లో చెబుతున్నారు. అందుకే ప్రతి ఛానల్‌లో ఒకే చర్చ సాగుతోంది 118 అనే మ్యాజిక్ ఫిగర్‌ను విజయ్ చేరుకోగలడా?రోజంతా అదే వార్త. సాయంత్రం అదే విశ్లేషణ. ప్రత్యేక చర్చల్లో కూడా అదే ప్రశ్న. ఒకసారి ఆశ కలుగుతోంది, మరొకసారి నిరాశ వెంటాడుతోంది. రాజకీయ సమీకరణాలు మారినప్పుడల్లా నా మనసులో కూడా ఆశలు,

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

ఆందోళనలు మారిపోతున్నాయి. ఒక అభిమానిగా నేను వార్తలు మాత్రమే కాదు, ప్రతి రాజకీయ పరిణామాన్ని నా వ్యక్తిగత జీవితంలో జరుగుతున్న సంఘటనలా అనుభవించాను.

విజయ్ సర్ గవర్నర్ గారిని కలవడానికి వెళ్లినప్పుడు నా మనసులో చాలా ఆశలు ఉన్నాయి. ప్రజలు ఇచ్చిన భారీ మద్దతు, ఎన్నికల్లో సాధించిన అద్భుతమైన ఫలితం, ఆయన చుట్టూ కనిపిస్తున్న ఉత్సాహం ఇవన్నీ చూసి ఏదో సానుకూల నిర్ణయం వస్తుందని అనుకున్నాను.కానీ పరిస్థితులు నేను ఊహించినట్లు జరగలేదు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన సంఖ్యా బలం ఇంకా నిరూపించలేదని, ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం లేదని గవర్నర్ స్పష్టం చేసినట్లు వార్తలు వచ్చాయి. ఆ తర్వాత విజయ్ సర్ గవర్నర్ భవనం నుంచి బయటకు వస్తున్న దృశ్యాలను టీవీలో చూపించారు.ఆ దృశ్యాలు చూసినప్పుడు నా మనసు ఒక్కసారిగా భారంగా మారిపోయింది. ఎన్నికల్లో అంత పెద్ద విజయం సాధించిన తర్వాత కూడా ఆయన ముఖంలో కనిపించిన గంభీరత నన్ను బాధించింది. ఎన్నో ఆశలతో వెళ్లి, ఆశించిన ఫలితం లేకుండా తిరిగి రావాల్సి రావడం ఎంత కష్టంగా ఉంటుందో అని ఆలోచించాను.ఒక అభిమానిగా ఆ క్షణంలో నేను రాజకీయాలను కాదు, ఒక మనిషి భావోద్వేగాలను ఊహించడానికి ప్రయత్నించాను. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టాలని కోరుకున్న వ్యక్తి, తన లక్ష్యానికి చాలా దగ్గరగా వెళ్లి కూడా ఇంకా ఎదురుచూడాల్సి రావడం ఎంత నిరాశ కలిగిస్తుందో అనిపించింది. టీవీ ముందు కూర్చొని ఆ వార్తలు చూస్తున్నప్పుడు నాకు తెలియకుండానే మనసులో బాధ కలిగింది. గెలిచిన ఆనందం గురించి కొన్ని రోజులుగా వింటున్న నేను, ఇప్పుడు ఎదురైన ఈ అడ్డంకిని చూసి నిరుత్సాహానికి గురయ్యాను. ఒకసారి అనిపించింది ప్రజల మద్దతు ఉన్నా, రాజకీయాల్లో ప్రతి అడుగూ ఎంత క్లిష్టంగా ఉంటుందో!

అయితే అదే సమయంలో విజయ్ సర్ ముఖంలో కనిపించిన ప్రశాంతత కూడా నా దృష్టిని ఆకర్షించింది. పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా, ఆయన ఓర్పుతో వ్యవహరిస్తున్నట్లు అనిపించింది. ఆ క్షణంలో నాకు ఒక విషయం అర్థమైంది. నిజమైన నాయకత్వం అనేది విజయాలను మాత్రమే స్వీకరించడం కాదు; నిరాశలను కూడా ధైర్యంగా ఎదుర్కోవడం.అందుకే ఆ రోజు నేను బాధపడినా, అదే సమయంలో ఆయన మళ్లీ ప్రయత్నిస్తారనే ఆశను కూడా కోల్పోలేదు. ఒక అభిమానిగా నా మనసు నిరాశతో నిండిపోయినా, కథ ఇంకా ముగియలేదనే భావన కొన్ని రోజులుగా కొనసాగిన రాజకీయ అనిశ్చితి, చర్చలు, ఊహాగానాల తర్వాత పరిస్థితులు క్రమంగా

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

మారడం ఆరంభమైంది. రోజు వార్తలు చూస్తున్న నాకు కూడా రాజకీయ సమీకరణాల్లో కొత్త పరిణామాలు కనిపించసాగాయి. ఒకప్పుడు అసాధ్యంగా అనిపించిన సంఖ్యా బలం ఇప్పుడు విజయ్ సర్ కు అనుకూలంగా మారుతున్నట్లు వార్తలు వచ్చాయి.ఆ రోజు ఉదయం నుంచే వార్తా ఛానళ్లు అసాధారణ ఉత్కంఠతో నిండిపోయాయి.

విజయ్ మరోసారి గవర్నర్‌ను కలవనున్నారు అనే వార్త ప్రముఖంగా ప్రసారం అవుతోంది. ఈసారి మాత్రం పరిస్థితి భిన్నంగా ఉందని అందరూ చెబుతున్నారు. అవసరమైన సంఖ్యా బలాన్ని ఆయన తనతో తీసుకువెళ్తున్నారని వార్తలు వస్తున్నాయి.అనిశ్చితి స్థానంలో ఇప్పుడు ఆశ కనిపిస్తోంది.నేను కూడా టీవీ ముందు ఆసక్తిగా కూర్చొని ప్రతి క్షణాన్ని గమనిస్తున్నాను. లోక్ భవన్ వెలుపల మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. దేశవ్యాప్తంగా ప్రజల దృష్టి ఆ సమావేశంపైనే నిలిచింది. రాజకీయ విశ్లేషకులు కూడా ఈ భేటీ తో రాజకీయాలు మారవచ్చని చెబుతున్నారు.కొద్దిసేపటి తర్వాత విజయ్ సర్ తన ప్రతినిధులతో కలిసి లోక్ భవన్‌లోకి ప్రవేశించారు. ఆయన ముఖంలో కనిపించిన ఆత్మవిశ్వాసం నాలో ఆశను కలిగించింది. గతసారి కనిపించిన అనిశ్చితి స్థానంలో ఈసారి ఒక స్థిరమైన నమ్మకం కనిపిస్తున్నట్లు అనిపించింది. అవసరమైన మద్దతుకు సంబంధించిన పేపర్లలను గవర్నర్ ముందు సమర్పిస్తున్న దృశ్యాలను నేను చూద సాగాను.

ఆ సమావేశం ముగిసే వరకు ప్రతి నిమిషం ఎంతో ఉత్కంఠగా గడిచింది. టీవీ ముందు కూర్చొని నేను కూడా లక్షలాది మంది అభిమానుల మాదిరిగానే ఎదురు చూస్తున్నాను. చివరకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వార్త వెలువడింది. గవర్నర్ సమర్పించిన సంఖ్యా బలంపై సంతృప్తి వ్యక్తం చేసి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి విజయ్ సర్ ను ఆహ్వానించినట్లు ప్రకటించారు.ఆ వార్త విన్న క్షణంలో నా ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కొన్ని రోజులుగా మనసులోపేరుకుపోయిన ఆందోళన ఒక్కసారిగా తొలగిపోయినట్లైంది. టీవీ ఛానళ్లన్నీ "విజయ్ ప్రమాణ స్వీకారానికి గవర్నర్ ఆహ్వానం" అనే వార్తను ప్రముఖ న్యూస్‌గా ప్రసారం చేస్తున్నాయి. అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. ప్రజలు వీధుల్లోకి వచ్చి ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఆ క్షణంలో నాకు నాన్న గుర్తొచ్చారు. ఆయన ఉంటే ఎంత సంతోషపడేవారో అనిపించింది. మేమిద్దరం కలిసి ఈ వార్తను చూస్తూ ఎంత ఆనందించేవాళ్లమో ఊహించుకున్నాను. నా కళ్లలో ఆనందభాష్పాలు మెరిశాయి. ఎందుకంటే అది కేవలం ఒక రాజకీయ విజయం కాదు నేను

ఎన్నో సంవత్సరాలుగా అభిమానిస్తున్న వ్యక్తి జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టం.గవర్నర్ ఆహ్వానం ఇచ్చిన ఆ క్షణం నుంచి ప్రమాణ స్వీకార వేడుక కోసం దేశమంతా ఆసక్తిగా ఎదురుచూడసాగింది. ఎన్నో సంవత్సరాలుగా వెండితెరపై ప్రజల అభిమానాన్ని గెలుచుకున్న విజయ్, ఇప్పుడు ప్రజాస్వామ్య వేదికపై నాయకుడిగా తన కొత్త ప్రయాణాన్ని ఆరంభించబోతున్నారనే ఆలోచన నా హృదయాన్ని గర్వంతో నింపేసింది.తమిళనాడు సీఎం గా విజయ్... అనే ప్రకటన వచ్చిన క్షణం నుంచే నా గుండె వేగంగా కొట్టుకోవడం ఆరంభించింది. టీవీ ముందు కూర్చొని ఆ వార్తలను ఆసక్తిగా చూస్తున్నాను. కొన్ని రోజులుగా కొనసాగిన ఉత్కంఠ, ఆశ, ఆందోళన అన్నీ ఆ ఒక్క క్షణంలో పరాకాష్టకు చేరుకున్నాయి.తర్వాత ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆరంభమైంది. వేదికపై ఉన్న ప్రముఖులు, అతిథులు, అధికారులు అందరూ తమ స్థానాల్లో కూర్చున్నారు. దేశం మొత్తం ఆ కార్యక్రమాన్ని ఆసక్తిగా గమనిస్తోంది. నేనూ టీవీకి అతుక్కుపోయినట్లే చూస్తున్నాను.అంతలో ఆ క్షణం వచ్చింది. సి జోసెఫ్ విజయ్ ఎను నాన్...అని ప్రమాణ స్వీకారం ఆరంభమైనప్పుడు నా కళ్లలో ఆనందం మెరిసింది. నా హృదయం చెప్పలేని ఆనందంతో నిండిపోయింది. ఆ మాటలు విన్న వెంటనే నాకు తెలియకుండానే ముఖంపై చిరునవ్వు వచ్చింది. ఎన్నో రోజులుగా ఎదురుచూసిన క్షణం నా కళ్ల ముందే నిజమవుతున్నట్లు అనిపించింది.

ఒకప్పుడు థియేటర్‌లో హీరోగా చూసిన వ్యక్తిని ఇప్పుడు రాష్ట్ర సీఎం గా ప్రమాణ స్వీకారం చేస్తూ చూడటం నాకు ఎంతో ప్రత్యేకంగా అనిపించింది. ఇది కేవలం ఒక రాజకీయ సంఘటన మాత్రమే కాదు; ఒక అభిమానిగా నా భావోద్వేగాలతో ముడిపడిన క్షణం. అందుకే ఆ ఆనందాన్ని మాటల్లో పూర్తిగా చెప్పలేకపోయాను.ఆ సమయంలో నాకు వెంటనే నాన్న గుర్తొచ్చారు. మేమిద్దరం కలిసి చూసిన విజయ్ సినిమాలు, ఆయన గురించి మాట్లాడుకున్న సందర్భాలు, థియేటర్‌లో గడిపిన రోజులు అన్నీ ఒక్కసారిగా నా మనసులో మెదిలాయి.నాన్న ఈ రోజు ఉంటే ఎంత సంతోషపడేవారో! అనే ఆలోచన వచ్చి నా కళ్లలో నీళ్లు తిరిగాయి.ఆ ఆనందంలో ఒక చిన్న బాధ కూడా కలిసిపోయింది. ఎందుకంటే ఆ క్షణాన్ని నాన్నతో కలిసి చూడలేకపోయాను. కానీ అదే సమయంలో ఆయన జ్ఞాపకం నా పక్కనే ఉన్నట్టుగా అనిపించింది. ఆ వార్తను చూస్తూ నేను నవ్వినప్పుడు, ఎక్కడో ఆయన కూడా నన్ను చూసి సంతోషిస్తున్నట్టుగా అనిపించింది.ఆ రోజు నా జీవితంలో మరచిపోలేని రోజుగా నిలిచిపోయింది. టీవీలో వినిపించిన తమిళనాడు సిఎం విజయ్ ...

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-2, (April,May&June), 2026

నా మనసులో ఎప్పటికీ మారుమోగుతూనే ఉంటాయి. ఒక అభిమానిగా ఆ క్షణం నాకు గర్వాన్ని, ఆనందాన్ని, భావోద్వేగాన్ని ఒకేసారి ఇచ్చిన అపూర్వమైన అనుభూతిగా మిగిలిపోయింది.

విజయ్ సర్ సినిమాల్లో ఉన్నప్పుడు కోట్లాది మంది అభిమానులు ఆయనను హీరోగా చూశారు. కానీ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఆయన తమిళనాడు సీఎం స్థాయికి చేరుకుని, ఆ తర్వాత తమిళనాడు మాజీ సీఎం ఎం.కె. స్టాలిన్ ను కలవడం అనేది పోటీ ముగిసిన తర్వాత కూడా గౌరవం కొనసాగాలి అనే సందేశాన్ని ఇస్తుంది.ఎన్నికల సమయంలో తీవ్రమైన రాజకీయ విమర్శలు, సభలు, ప్రచారాలు, వాదోపవాదాలు జరిగి ఉండవచ్చు. కానీ ఫలితాలు వచ్చిన తర్వాత విజయ్ స్వయంగా వెళ్లి స్టాలిన్ సర్ ను కలిస్తే, అది రాజకీయ సంస్కృతిలో ఒక మంచి ఉదాహరణగా నిలిచింది. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో వ్యక్తులు శాశ్వత విరోధులులు కాదు వారి విధానాలు మాత్రమే భిన్నంగా ఉంటా, అప్పటి వరకు రాష్ట్రాన్ని నడిపిన నాయకుడిని మర్యాదపూర్వకంగా కలవడం అనేది ఒక ప్రయాణానికి గుర్తుగా కనిపిస్తుంది. సినీ నటుడు నుంచి జన నాయగన్ గా మారిన మార్గంలో అది ఒక ముఖ్యమైన మైలురాయిగా అనిపించింది. **తమిళనాడు సీఎం గా విజయ్ ఎన్నో విజయాలు సాధిస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని నేను కోరుకుంటున్నాను. ఒక అభిమానిగా ఆయన రాజకీయ ప్రయాణం విజయవంతం కావాలని, ప్రజలకు ఉపయోగపడే పాలన అందించాలని ఆశిస్తున్నాను.**

.

**ఆధార గ్రంథాలు:**

**Self-Authored**